దివ్యాంగులకు చేయూత ఇవ్వాలి

దివ్యాంగుల దినోత్సవ సదస్సును ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, వైద్యులు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 3 : వైద్యపరంగా అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించి, దివ్యాంగులకు అండగా నిలిచామని గాంధీ దవాఖాన వైద్యులు అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గాంధీ దవాఖాన ఆర్థోపెడిక్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ బి.వాల్యా ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశేఖర్ రావు, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సి. హెచ్.ఎన్.రాజకుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబోధ్, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీనివాస్, ఉస్మానియా దవాఖాన ఆర్థోపెడిక్ హెచ్‌ఓడీ డాక్టర్ పి.ఎల్.శ్రీనివాస్, డాక్టర్ బన్సీలాల్, ఇన్‌కం ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాశ్ రాథోడ్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సదస్సులో గాంధీ ఆర్థోపెడిక్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అర్జున్, డాక్టర్ సావిత్రి, డాక్టర్ హారిక, డాక్టర్ స్వరూప, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రమేశ్‌బాబు, డాక్టర్ నిరంజన్, డాక్టర్ విష్ణు, ఉస్మానియా నుండి డాక్టర్ మునావర్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో రిజర్వేషన్ ఇవ్వాలి

నిర్మల్.. లంబాడి తండాలో జన్మించిన తాను తాను పుట్టుక నుంచే అంగవైకల్యంతో ఉన్నానని ఇన్‌కం ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాశ్ రాథోడ్ అన్నారు. ఈ రోజు ఆదాయపు పన్నుల శాఖలో సహాయ కమిషనర్‌గా సేవలు విధులను నిర్వహిస్తున్నానన్నారు. తన ఇద్దరు కూతుళ్ళు డాక్టర్లుగా వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. 2016 నుండి దివ్యాంగుల హక్కుల పరిరక్షణపై చట్టం ఏర్పడ్డప్పటికి, ఇప్పటికి సమాజం నుండి వివక్ష ఎదుర్కొంటున్నారని అన్నారు.

వైకల్యం నుంచి గాంధీ వైద్యులు కాపాడారు..

ఆదిలాబాద్ జిల్లా నుంచి వచ్చిన నర్సింహ మాట్లాడుతూ.. 28 ఏండ్ల క్రితం నక్సలైట్లు దాడి చేసిన ఘటనలో తన భుజంలోకి వెళ్ళిన బుల్లెట్ ఎన్ని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళినా తొలగించలేదని అన్నారు. 2023లో ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ ప్రత్యేక చొరవ తీసుకుని తనను గతేడాది డిసెంబర్ లో స్వయంగా వచ్చి గాంధీ దవాఖాన చేర్చారన్నారు. ఆర్థోపెడిక్ హెచ్‌ఓడీ, ప్రొ. బి.వాల్యా, వైద్యులు ఎనిమిది గంటల పాటు శ్రమించి, ఆపరేషన్ నిర్వహించి తన భుజంలో ఉన్న బుల్లెట్‌ను తొలగించారన్నాడు. గాంధీ ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు తనకు పునర్జన్మ ప్రసాదించారని, వారికి ఋణపడి ఉంటానని చెప్పాడు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పెన్షన్ పెంపు

చిక్కడపల్లి, డిసెంబర్ 3 : దివ్యాంగులకు పెన్షన్‌ను పెంచిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వం దేనని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ గాంధీనర్‌లో దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పెంపుతో పాటు దివ్యాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయక పోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఎన్‌పీఆర్‌డీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శబరి చావ్లా, నాయకులు సైదులు, డి.ధనమ్మ, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



దివ్యాంగులకు చేయూత అందించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అడిక్‌మెట్ డివిజన్ లలితానగర్ కమ్యూనిటీ హాల్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్, ఊతకర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్కిల్-15 డీసీ ఖాదర్ మొయినుద్దిన్, డీపీవో సుధాకర్, వీపీవో శంకుతల, బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, ముచ్చకుర్తి ప్రభాకర్, అస్లాం, అబ్బు, టైలర్ శ్రీను, మోసిన్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

మల్లికార్జున్‌కు ఉత్తమసేవా అవార్డు

చిక్కడపల్లి,డిసెంబర్ 3 : ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్‌కు ఉత్తమ సేవా అవార్డు దక్కింది. 14 ఏండ్లుగా ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా దివ్యాంగుల హక్కుల కోసం పనిచేస్తున్న మల్లికార్జున్‌కు సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా అవార్డును అందజేసింది. ప్రభుత్వం అధికారికంగా మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దివ్యాంగులు కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, దివ్యాంగుల సాధికారితక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ చేతుల మీదుగా మల్లికార్జున్ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, మహ్మమ్మద్ షఫీ, తుడుం లక్ష్మి పాల్గొన్నారు.

వారాసిగూడలో 'ఆపరేషన్ రోప్'

చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారాసిగూడలో పోలీసులు డ్రైవ్‌లో భాగంగా పుట్‌పాత్ ఆక్రమణల తొలగించారు. పుట్‌పాత్‌ను ఆక్రమించిన చిల్లర వ్యాపారులు, తోపుడు బళ్లను ఖాళీ చేయించారు. పాదచారులు, ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తున్న వారికి జరిమానా విధించారు.

- ఉస్మానియా యూనివర్సిటీ

తెరుచుకోనున్న లేడీస్ హాస్టల్ వెనుకవైపు ఉన్న గేటు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ లేడీస్ హాస్టల్ వెనుకవైపు ఉన్న గేటు తెరుచుకోనున్నది. ప్రశాంతమైన వాతావరణంలో చదువులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వీసీ ప్రొ.ఎం. కుమార్ అధికారులను ఆదేశించారు. ఓయూ భద్రతా సిబ్బందితో సమీక్షించారు. విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకుల వినతి, సలహాలను పరిగణనలోకి తీసుకుని ర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన గేట్ల మూసివేత సమయాన్ని గంట పాటు పొడిగించిన అధికారులు, తాజాగా లేడీస్ హాస్టల్ వెనుకవైపు ఉన్న గేటును 24 గంటలూ తెరిచే ఉంచాలని నిర్ణయించారు. భారీ, రవాణా, వాణిజ్య వాహనాలను ప్రధాన రహదారిలోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల రక్షణ, సౌకర్యార్థం అవసరమైన చోట తనిఖీలు, పహారా, రాత్రివేళల్లో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిస్థితులకనుగుణంగా అసవరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం గా ఉండాలన్నారు. ఓయూ భద్రతా సిబ్బందికి ఉన్న అధికారాలను వినియోగించుకుని అవసరమైనపుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మహిళ, బాలికల వసతి గృహాల భద్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుకోవాలని చెప్పారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బేగంపేట్ డివిజన్‌కు చెందిన 11 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్,శేఖర్ ముదిరాజ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

- బేగంపేట్

ప్రజల నాయకుడు ఎమ్మెల్యే తలసాని

బోయిగూడలో మిఠాయిలను పంచి సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 3 : అందుబాటులో ఉంటూ, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రజల నాయకుడని బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్.వెంకటేశన్ రాజు అన్నారు. సనత్‌నగర్ ఎమ్మెల్యేగా తలసాని గెలిచి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం బోయిగూడ ఐడీహెచ్ కాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మిఠాయిలను పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు గజ్జెల శ్రీను, యూత్ సెల్ అధ్యక్షుడు వెంకట్, నాయకులు సురేశ్, శివ, మల్లేశ్, సదానంద్, సుధాకర్‌రెడ్డి, నర్సింహ, కల్యాణ్‌రామ్, ఏసూరి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఏడాది పూర్తి చేసుకున్న ముఠా గోపాల్‌ను మంగళవారం ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు దీన్‌దయాల్ రెడ్డి, రవి యాదవ్, హమ్మదుల్లా బక్తియారి, శ్రీధర్ రెడ్డి, డి.శివముదిరాజ్, బల్ల ప్రశాంత్, శ్రీనివాస్ సన్మానించారు.

- ముషీరాబాద్

ఓయూలో శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 3: మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాలు పెద్ద పెట్టున నివాళులర్పించాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పలువురు విద్యార్థి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి తన ప్రాణాలను బలి చేసిన ధీరోదాత్తుడని గుర్తు చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, నోముల శేషు, చందు, బారి అశోక్, వలిగొండ నరసింహ, కొమ్ము శేఖర్, అజయ్ సామ్రాట్, సుమంత్, సూరిబాబు, గణేశ్, వెంకట్, నరేశ్, క్రాంతి, గిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి

చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాది కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాయకుడు, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘంటసాల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అర్చనా వెంకటేశ్వర రావు, ప్రతాప వంశీకృష్ణ, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

'బిల్లులు సకాలంలో చెల్లించండి'

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 3: జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు బిల్లులను సకాలంలో చెల్లించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌సింగ్, సికింద్రాబాద్ సర్కిల్ అధ్యక్షుడు గండికోట ఆనంద్ ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మార్చి నుంచి బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలి

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్ బస్తీకి చెందిన 19 దళిత కుటుంబాల ఇండ్లను గత జనవరి 29న రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. బాధితులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్,ఆనంద్ ఢిల్లీలో ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్ మక్వాన్‌కు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

- చిక్కడపల్లి

విద్యార్థుల చావుకు కారణవుతున్న కార్పొరేట్ సంస్థలు

ముషీరాబాద్, డిసెంబర్ 3 : విద్యార్థుల చావులకు కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలలు రద్దు చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం రాంనగర్ చౌరస్తాలో తనుష్ మృతికి కారణమైన నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థల దిష్టిబొమ్మ దహనం చేశారు. తనీష్ మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ర్యాంకుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, యశ్వంత్, ఝాన్సీ, రమేశ్, శ్రీను, సందీప్, రామకృష్ణ, గౌతం, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 3: ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని పలువురు విద్యార్థులు ఎంపీఈడీ పరీక్షలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాలలో సెక్యూరిటీ, కుక్కలు తప్ప రెగ్యూలర్ స్టూడెంట్స్ ఎవరూ ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో ప్రొఫెసర్లు సరిగా లేకపోవడంతో విద్యావ్యవస్థ నీరుగారిపోతుందని వాపోయారు. ఈ అంశంపై గతంలో వీసీ, రిజిస్ట్రార్‌లకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యోగ షెడ్డు నిర్మాణ పనులు షురూ

అమీర్‌పేట్, డిసెంబర్ 3 : సనత్‌నగర్ డివిజన్ బీకేగూడ పార్కులో రూ. 35 లక్షల వ్యయంతో చేపడుతున్న యోగ షెడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. యోగ షెడ్డు నిర్మాణానికి అప్పటి మంత్రిగా తలసాని చొరవ తీసుకున్న విషయం తెలిసిందే. బీకేగూడ పార్కులో కూడా ఈ తరహా షెడ్డు నిర్మాణానికై ఇక్కడ యోగ సాధకుల నుంచి గతంలో వరుస విజ్ఞప్తులు వెల్లువెత్తడంతో తలసాని సానుకూలంగా స్పందించారు. దీంతో ఇక్కడ కూడా యోగ షెడ్డు నిర్మాణ పనులకు మార్గం సుగమమైంది. బీకే గూడ పార్కులో యోగ సాధకుల సౌకర్యార్థం త్వరలోనే చక్కటి షెడ్డు అందుబాటులో వస్తుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సందీప్, బీఆర్ఎస్ నాయకులు, వయోధిక మండలి ప్రతినిధులు పాల్గొన్నారు

యోగ షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

అభినందనలు

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.కాశింను తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) (డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్) ప్రతినిధులు మంగళశారం కలిసి అభినందించారు. టీజీసీటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బ్రిజేశ్, డాక్టర్ సంగి రమేశ్ పాల్గొన్నారు.

- ఉస్మానియా యూనివర్సిటీ

ఉపకులాల అభివృద్ధికి సమగ్ర నివేదిక ఇవ్వాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 3 : మాదిగ ఉపకులాల జీవన స్థితిగతులపై ప్రతేక్య అధ్యయనం చేసి వారి అభివృద్ధికి చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేయాలని టీ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు, మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరి మాదిగ అన్నారు. మంగళవారం బూర్గుల రామకృష్ణరావు భవన్‌లో కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంసీఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు సురేశ్ మాదిగ, చిన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైల్డ్‌లైఫ్ బోర్డు సభ్యుడిగా శ్రీనివాసులు

వైల్డ్‌లైఫ్ బోర్డు సభ్యుడిగా ప్రొ. సి. శ్రీనివాసులు నియమితులయ్యారు. ఆయన ఓయూ జువాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఓయూలో సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ స్టడీస్ డైరెక్టర్, రూసా 2.0 నోడల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే ఆయన తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు సభ్యునిగా సైతం సేవలందిస్తున్నారు. ఆయనను ఓయూ వీసీ ప్రొ.ఎం. కుమార్, రిజిస్ట్రార్ ప్రొ.నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొ. సి. శ్రీనివాసులు అభినందించారు.

- ఉస్మానియా యూనివర్సిటీ

అటానమస్ కళాశాలలు నిబంధనలు పాటించాల్సిందే

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని అటానమస్ కళాశాలలు నిబంధనలను పాటించాల్సిందేనని ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ స్పష్టం చేశారు. స్వయం ప్రతిపత్తిని సంపూర్ణ స్వేచ్ఛగా అర్థం చేసుకోకూడదని సూచించారు. యూజీసీ మార్గదర్శకాల ప్రకారం స్వయం ప్రతిపత్తి సంస్థల విధులు, బాధ్యతలపై చర్చించేందుకు అటానమస్ కళాశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఓయూ సెనేట్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులతో పాటు పరీక్షల కంట్రోలర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్‌నాయక్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ. శ్రీనగేశ్, యూజీసీ డీన్ ప్రొ. లావణ్య, సీడీసీ డీన్ ప్రొ.రాజేంద్ర, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్, సీడీసీ కో -ఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ స్వాతి పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు న్యాయం చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులు ఓయూ పరిపాలనా భవనం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. డిటెన్షన్ విధానంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్‌లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్, నాయకులు సయ్యద్, వెంకట్, ఖాజా, అఖిల్, నరేశ్ పాల్గొన్నారు.